# బద్వేల్ లో నేడు ఎంఆర్ఎఫ్ సెంటర్ ప్రారంభం

**మున్సిపల్ కమీషనర్ ఎం. కృష్ణ**






**బద్వేల్,జులై17.అక్షర టైమ్స్:-** బద్వేల్ పురపాలక సంఘం పరిధిలో రూ.3.32 కోట్ల వ్యయంతో నిర్మించిన ఆధునిక మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ (ఎం.ఆర్.ఎఫ్ = మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ) సెంటర్ ప్రారంభోత్సవం నేడు ఘనంగా నిర్వహించనున్నట్లు బద్వేల్ పురపాలక సంఘం కమీషనర్ యం. కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానంలో ప్రారంభించనున్నారన్నారు.పురపాలక సంఘ పరిధిలో ప్రతిరోజూ సేకరించే ఘన వ్యర్థాలను ఈ ఆధునిక ఎంఆర్ఎఫ్ సెంటర్‌లో శాస్త్రీయ పద్ధతిలో వర్గీకరించి, పునర్వినియోగానికి అనువైన వ్యర్థాలను తిరిగి వినియోగంలోకి తీసుకురావడం, మిగిలిన వ్యర్థాలను పర్యావరణహిత విధానాల్లో నిర్వహించడం ద్వారా పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన, సుస్థిరమైన బద్వేల్ పట్టణ నిర్మాణానికి ఈ కేంద్రం కీలకంగా దోహదపడుతుందని కమిషనర్ పేర్కొన్నారు. అదేవిధంగా, ఘన వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణకు ఈ కేంద్రం ఒక మైలురాయిగా నిలిచి, స్వచ్ఛ ఆంధ్ర -- స్వర్ణ ఆంధ్ర లక్ష్యాల సాధనతో పాటు స్వచ్ఛ సర్వేక్షణ్ ప్రమాణాలను మరింత మెరుగుపరచడంలో ముఖ్య పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని పేర్కొంటూ, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిషనర్ కోరారు.



www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
కర్నూలు, నంద్యాల జిల్లా
వైయస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లా


# ఎస్సీ కమిషన్ పర్యటనలో ప్రోటోకాల్ మాయం!

**క్యాబినెట్ ర్యాంక్ హోదా ఉన్నా దక్కని అధికారిక గౌరవం**

**ప్రైవేట్ లాడ్జిలో బస..హాస్టల్ నుంచి భోజనాలు**

**అధికారుల నిర్లక్ష్యంపై బ్రహ్మంగారిమఠంలో సర్వత్రా విమర్శలు**

**సమాధానం దాటవేసినా.. విద్యార్థులతో కలిసి తిని నిరాడంబరత చాటుకున్న కమిషన్**






**బ్రహ్మంగారిమఠం,జులై17.అక్షర టైమ్స్:-** రాష్ట్రంలో అత్యున్నతమైన క్యాబినెట్ ర్యాంక్ హోదా కలిగిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ పర్యటనలో స్థానిక రెవెన్యూ యంత్రాంగం ప్రోటోకాల్‌ను గాలికొదిలేసింది.ముదుమాల గుండాపురం గ్రామానికి చెందిన యువకుల అనుమానాస్పద మరణాల పట్ల బత్తుల కుటుంబాలను పరామర్శించేందుకు విచ్చేసిన కమిషన్‌కు కనీస మర్యాదలు కల్పించడంలో అధికారులు ఘోరంగా విఫలమయ్యారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.రాజ్యాంగబద్ధమైన ఒక ఉన్నత కమిషన్ పర్యటనను ఇంత నిర్లక్ష్యంగా చూస్తారా అంటూ స్థానిక ప్రజలు, ప్రజాసంఘాలు ముక్కున వేలేసుకుంటున్నాయి.

**అసలేం జరిగిందంటే..?**

ఇటీవల మండలంలో తీవ్ర సంచలనం సృష్టించిన యువకుల జంట మరణాల కేసు నిమిత్తం బాధితుల కుటుంబాలను పరామర్శించడానికి ఎస్సీ కమిషన్ బ్రహ్మంగారిమఠం విచ్చేసింది. బాధితులకు ధైర్యం చెప్పిన అనంతరం వారు వీరబ్రహ్మేంద్రస్వామి వారిని దర్శించుకున్నారు. అయితే, అధికారిక పర్యటనలో ఉన్న కమిషన్ బస కోసం ప్రభుత్వ అతిథి గృహాన్ని సిద్ధం చేయకపోవడంతో వారు ఒక ప్రైవేట్ లాడ్జిలో విడిది చేయాల్సి వచ్చింది. అక్కడితో ఆగకుండా మధ్యాహ్న భోజన సమయానికి కూడా రెవెన్యూ యంత్రాంగం ఎలాంటి విఐపి భోజన వసతి ఏర్పాట్లు చేయలేదు. కనీసం భోజన మర్యాదలు కూడా చేయలేదు స్థానిక ఎస్సీ హాస్టల్ (వసతి గృహం) నుండి భోజనం తెప్పించాల్సి వచ్చింది. క్యాబినెట్ హోదా ఉన్న ఒక ఉన్నతాధికారి పర్యటనలో ఇలాంటి ఏర్పాట్లు జరగడంపై స్థానికంగా తీవ్ర చర్చ నడిచింది.

**జర్నలిస్టుల ప్రశ్నకు కమిషన్ నిరాడంబరత..**

ఈ అమానుషమైన ప్రోటోకాల్ లోపంపై 'బ్రహ్మంగారిమఠం వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ "ప్రతినిధులు నేరుగా ఎస్సీ కమిషన్‌ను ప్రశ్నించారు. "మీకు కనీస ప్రోటోకాల్ ఏర్పాట్లు కూడా చేయలేదు సార్.." అని జర్నలిస్టులు ప్రస్తావించగా, కమిషన్ వారు ఎంతో ఓపికగా స్పందిస్తూ, "ఆ విషయం నాకు తెలియదు, అయినా ఇబ్బంది ఏముంది.. కావాలంటే అక్కడికే వెళ్లి తిందాం" అంటూ తమ నిరాడంబరతను చాటుకున్నారు. వెంటనే వారు ప్రైవేట్ లాడ్జి నుంచి బయలుదేరి స్థానిక ఎస్సీ హాస్టల్‌ను సందర్శించారు. వారి వెంట వచ్చిన ఆర్డీఓ, డీఎస్పీ, పోలీస్ సిబ్బంది అంతా కలిసి అక్కడే విద్యార్థులతో పాటు సాధారణ భోజనం చేశారు. కమిషన్ వ్యవహరించిన తీరుపై ప్రశంసలు కురుస్తున్నప్పటికీ, వెనుక ఉన్న అధికారుల వైఖరిపై మాత్రం నిప్పులు చెరుగుతున్నారు.

**చట్టం ఏం చెబుతోంది? ఇక్కడ ఏం జరిగింది?**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్యాబినెట్ హోదా కలిగిన వ్యక్తులు ఒక ప్రాంతానికి వస్తున్నారంటే వారం రోజుల ముందే సమాచారం అందుతుంది.నిబంధనల ప్రకారం స్థానిక ఆర్డీఓ మరియు తహశీల్దార్ నేతృత్వంలోని రెవెన్యూ యంత్రాంగం వారికి తగిన వసతి రవాణా భద్రతతో పాటు అధికారిక విఐపి భోజన ఏర్పాట్లను పర్యవేక్షించాలి. ఇది సదరు వ్యక్తులకు ఇచ్చే సౌకర్యం కాదు, వారు ప్రాతినిధ్యం వహిస్తున్న రాజ్యాంగ వ్యవస్థకు ఇచ్చే గౌరవం.

**కనిపించిన లోపం**

ఈ పర్యటనలో అధికారుల మధ్య ముందస్తు సమన్వయం పూర్తిగా లోపించింది. ప్రైవేట్ లాడ్జిలో బస కల్పించడం, చివరి నిమిషంలో హాస్టల్ భోజనం తెప్పించుకోవాల్సి రావడం ఖచ్చితంగా ప్రోటోకాల్ నిబంధనల ఉల్లంఘనే అవుతుంది.

**నిర్లక్ష్యం ఎవరిది?**

ఉన్నతాధికారులు, కమిషన్ల పర్యటనల బాధ్యతను పర్యవేక్షించాల్సిన ప్రధాన బాధ్యత స్థానిక రెవెన్యూ (ప్రోటోకాల్) విభాగానిదే. అంతా బాగుంది అనిపించుకోవాల్సిన చోట, ఇలాంటి నిర్లక్ష్యపు ధోరణి ప్రదర్శించడం అధికారుల బాధ్యతారాహిత్యానికి అద్దం పడుతోంది. కమిషన్ సభ్యులే స్వయంగా హాస్టల్‌కు వెళ్లి తిని పెద్ద మనసు చాటుకోబట్టి సరిపోయింది కానీ లేదంటే జిల్లా యంత్రాంగం సమాధానం చెప్పుకోలేని పరిస్థితి వచ్చేదనడంలో సందేహం లేదు.

# విద్యార్థులకు సామాగ్రి పంపిణీ చేసిన బిబిఎన్ రెడ్డి



**బ్రహ్మంగారిమఠం,జులై17.అక్షర టైమ్స్:-** బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని కందిమల్లయ్యపల్లె -1 అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులకు విద్యా సామాగ్రిని బిబిఎన్ రెడ్డి లాడ్జి యజమాని, టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ సీనియర్ బిజినెస్ లీడర్ ఓబుల్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో చదువుకొని సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యే సమాజాభివృద్ధికి పునాది అని పేర్కొంటూ, పేద మరియు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు అవసరమైన సహాయ సహకారాలు అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. ఓబుల్ రెడ్డి విద్య, ఆరోగ్యం, సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎప్పటికప్పుడు ముందుండి సేవలందిస్తూ, అవసరమైన వారికి తన వంతు సహాయాన్ని అందిస్తున్నారు. విద్యార్థులకు ప్రోత్సాహకంగా విద్యా సామాగ్రి పంపిణీ చేయడం, యువతకు మార్గదర్శకత్వం అందించడం, సామాజిక అభివృద్ధికి తోడ్పడే కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా ప్రజల ప్రశంసలు పొందుతున్నారు. ఆయన సేవాభావం పలువురికి ఆదర్శంగా నిలుస్తోంది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ మంజుల, సీపీఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్, దేవా, ఓబులేసు విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శ్రీ వాసవిమాతకు గోరింటాకు అర్చన పూజలు

**ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో విశేష పూజలు**



**వేంపల్లె,జులై17.అక్షర టైమ్స్:-** ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారికి శుక్రవారం గోరింటాకు అర్చన పూజలు ఘనంగా నిర్వహించినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా అర్చకుడు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ నేతృత్వంలో పంచామృతాభిషేకం, అర్చన, నివేదన, మహామంగళహారతి తదితర విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తి అమ్మవారిని పీఠంపై కొలువుదీర్చి గోరింటాకుతో ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. మహిళలు లలితా సహస్రనామ పారాయణం, వాసవి అష్టోత్తర శతనామావళి పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగేశ్వరమ్మ, యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు, నిర్వాహకుడు మిట్టా ప్రవీణ్‌తో పాటు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ గురుకుల పాఠశాల లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం



**బద్వేల్,జులై17.అక్షర టైమ్స్:-** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని మడకలవారిపల్లె డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నందు శుక్రవారం ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ శిబిరం లో గాంధీనగర్ వైద్యధికారి డాక్టర్ పి.శరత్ చంద్ర వచ్చి జ్వరము ఉన్న 35 మంది బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి రక్త పరీక్షలు నిర్వహించి మందులు కూడా ఇవ్వడం జరిగినది.ఈ సందర్భంగా డాక్టర్ పి. శరత్ చంద్ర మాట్లాడుతూ డెంగీ, మలేరియా, చికెన్ గున్యా ఎలా వస్తుందో వచ్చిన తర్వాత వాటి లక్షణాల గురించి, తీసుకో వలసిన జాగ్రత్త ల గురించి వివరించారు .ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే నిర్వహించాలన్నారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ప్రతి రోజు పొడి దుస్తులు ధరించి, మంచి పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు.హెల్త్ సూపర్వైజర్ వి.శివరామి రెడ్డి మాట్లాడుతూ డెంగ్యూ జ్వరము,డెంగ్యూ లక్షణాలు,అధిక జ్వరం, తలనొప్పి, వాంతులు, కళ్ల వెనుక నొప్పి, కండరాల నొప్పి, ఉంటుందని వాటి నివారణకు దోమతేరలు వాడడం, అల్ అవుట్ వాడ వలెనని చెప్పారు.మలేరియా జ్వరం వాటి లక్షణాలు చలి జ్వరం, తలనొప్పి వళ్ళునొప్పులు వస్తూ ఉంటాయన్నారు.ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ కె. వెంకటసుబ్బయ్య, ల్యాబ్ టెక్నీషియన్ మురళి, ఏఎన్ఎం వై.సరస్వతి, ఆశా కార్యకర్తలు కే. నారాయణమ్మ,జి.ప్రశాంతి,కళాశాల ప్రిన్సిపాల్ రమాదేవి స్టాఫ్ నర్స్ కే. కళావతి విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సాయి కిరణ్ రెడ్డి జన్మదినం సందర్భంగా అనాధలకు అన్నదానం



**బద్వేల్,జులై17.అక్షర టైమ్స్:-** తెలుగుదేశం పార్టీ నాయకులు ఏపీఐఐసీ డైరెక్టర్ వద్దిబోయిన ప్రసాద్ రెడ్డి కుమారుడు వి.బి.పి.ఆర్ కన్స్ట్రక్షన్స్ ఎం.డి వద్దిబోయిన సాయి కిరణ్ రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం బద్వేల్ పట్టణంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు కేక్ కట్ చేశారు.అన్నా క్యాంటీన్ లో మూడు పూటలా భోజనం ఏర్పాటు చేశారు.ఆర్టీసీ బస్టాండ్ ఆవరణము నందు ఆనాధలకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో టిడిపి మున్సిపాలిటీ అధ్యక్షులు వెంగళరెడ్డి , మునిపాలిటీ కార్యదర్శి మిత్తికాయల రమణ,గోపవరం యం.పి.పి కొండయ్య, అడ్వకేట్ శ్రీధర్,గోపవరం మండలం టిడిపి కోశాధికారి దేరంగుల విజయ్,నాయకులు కృష్ణారెడ్డి, ప్రశాంత్,కొమ్మురాజు శ్రీనివాసులు, బైసాని రవీంద్రారెడ్డి ,బైసాని మదన్ రెడ్డి, బిజివేముల రాజశేఖర్ రెడ్డి, షేక్ అలంగీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ 2.0 అవగాహన సదస్సు



**నంద్యాల,జులై17.అక్షర టైమ్స్:-** నంద్యాల ప్రొహిబిషన్ మరియు ఎక్సయిజ్ స్టేషన్ పరిధిలోని పాణ్యం చెంచు కాలనీ నందు జిల్లా కలెక్టర్ మేడం ఆదేశాలమేరకు మరియు నంద్యాల ప్రొహిబిషన్ మరియు ఎక్సయిజ్ జిల్లా అధికారి రవికుమార్ సార్ ఆదేశాల మేరకు పాణ్యం నందు గల చెంచు కాలనీ లో ఏర్పాటు చేసిన నవోదయశీ 2.0 అవగాహన కార్యక్రమంలో భాగంగా కాలనీ ప్రజల ను ఉద్దేశించి వారికి ఉపాధి కి సంబంధించి కుట్టు మిషన్ లను పెట్టుకొనుట గురించి పేపర్ ప్లేట్ పరిశ్రమల గురించి మరియు యువతకు మెకానిక్ ప్లంబర్ మరియు డ్రైవింగ్ కి సంబంధించి నైపుణ్యం ల గురించి నంద్యాల ప్రొహిబిషన్ మరియు ఎక్సయిజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఎస్ విజయకుమార్ మరియు నంద్యాల ప్రొహిబిషన్ మరియు ఎక్సయిజ్ స్టేషన్ సీఐ కృష్ణ మూర్తి పాణ్యం మండల తహశీల్దార్ ప్రవీణ్ కుమార్ మండల విద్యాశాఖ అధికారి సుబ్రమణ్యం, ఆరోగ్యశాఖ అధికారిని సుధారాణి మండల గిరిజన పాఠశాల హెడ్ మిస్ట్రెస్ విజయ భారతి, పాల్గొని కాలనీ ప్రజలకు అవగాహన కలిగించడం జరిగింది.ఇందులో భాగంగా పాణ్యం చెన్చు కాలనీలోని గిరిజన పాఠశాలలో మధ్యాహ్న భోజనం, ఏంఆరో ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజనం తనిఖీ చేయడం జరిగినది. ఇందులో నంద్యాల అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండ్ విజయకుమార్ సర్ మరియు నంద్యాల ఎక్సైజ్ సీఈ కృష్ణమూర్తి పాల్గొని సంతృప్తి వ్యక్తం చేశారు.



# బాలికలకు పుస్తకాల పంపిణీ

**నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో**

**కశెట్టి చంద్రశేఖర్ సౌజన్యంతో**

**ఇరవై అయిదు వేల రూపాయల విలువైన పుస్తకాల పంపిణీ.**







**నంద్యాల,జులై17.అక్షర టైమ్స్:-** నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లియో క్లబ్ సభ్యురాలు కశెట్టి తన్మయి తన జన్మదినోత్సవ సందర్భంగా మహానంది రోడ్డులో ఉన్న ఎయిమ్ ఫర్ సేవ బాలికల చాత్రాలయంలో,ఇరవై అయిదు వేల రూపాయల ఖరీదైన పుస్తకాలను పంపిణీ చేశారు.లయన్స్ క్లబ్ అధ్యక్షులు సందీప్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రవి కృష్ణ,జిల్లా బీజేపీ అధ్యక్షుడు అభిరుచి మధు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ తన్మయి గత కొన్ని సంవత్సరాలుగా తన పుట్టిన రోజు సందర్భంగా బాలికలకు అవసరమైన పుస్తకాలను ఇవ్వడం ప్రశంసనీయమన్నారు.పుట్టిన రోజు సందర్భంగా యువత వేడుకల కోసం అధిక ధనం వ్యయం చేయడం కన్నా ఆ రోజున అవసరమున్న చోట సేవా కార్యక్రమాలు చేయాలని కోరారు. అభిరుచి మధు మాట్లాడుతూ సేవా కార్యక్రమాలు చేయడం ద్వారా మనకు ఎంతో తృప్తిని, ఆనందాన్ని ఇస్తుందని అన్నారు. నంద్యాల లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయమన్నారు. కశెట్టి చంద్రశేఖర్ తన కుమార్తె తన్మయి పుట్టిన రోజు సందర్భంగా ప్రతి ఏటా ఈ సేవా కార్య క్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు.ఈ సందర్భంగా బాలికల సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో దాత కశెట్టి చంద్రశేఖర్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సందీప్, కార్యదర్శి మేడా చంద్రశేఖర్, కోశాధికారి సురేష్, రీజనల్ చైర్మన్ నిజాముద్దీన్, జోనల్ చైర్మన్ సోమేశుల నాగరాజు,సీనియర్ సభ్యులు చంద్ర మోహన్, పోసిన సుబ్బా రావు,యూసఫ్,డాక్టర్ కార్తికేయ,జగన్, ఛాత్రాలయ నిర్వహకులు మోక్షేశ్వరుడు, చాత్రాలయంలో ఉన్న బాలికలు పాల్గొన్నారు.

# నీట్-2026లో నారాయణ విద్యాసంస్థల విద్యార్థిని ప్రతిభ

**విద్యార్థిని విజయంపై హర్షం వ్యక్తం చేసిన కరస్పాండెంట్ కొట్టె నారాయణ రెడ్డి**



**వేంపల్లె,జులై17.అక్షర టైమ్స్:-** స్థానిక పట్టణంలోని పాత గండి రోడ్డులో ఉన్న నారాయణ విద్యాసంస్థల విద్యార్థిని పి. తేజస్విత ఇటీవల విడుదలైన నీట్--2026 ప్రవేశ పరీక్ష ఫలితాల్లో 720 మార్కులకు 560 మార్కులు సాధించి ప్రతిభ చాటినట్లు కరస్పాండెంట్ కొట్టె నారాయణరెడ్డి తెలిపారు. విద్యార్థిని సాధించిన విజయంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం సంస్థలకు గర్వకారణమని పేర్కొన్నారు. తేజస్విత భవిష్యత్తులో వైద్య విద్యను పూర్తి చేసి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థినిని అభినందించిన సంస్థల యాజమాన్యం, అధ్యాపకులు ఆమె మరిన్ని ఉన్నత విజయాలు సాధించి సంస్థలకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలి

**డ్వాక్రా సంఘాల బకాయిలు విడుదల చేయాలి**

**ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డా. తులసిరెడ్డి డిమాండ్**



**వేంపల్లె,జులై17.అక్షర టైమ్స్:-** ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేసి విద్యార్థులకు చెల్లించాలని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డా. ఎన్. తులసి రెడ్డి డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్మెంట్ కింద రూ.6,300 కోట్లు, స్కాలర్‌షిప్‌ల కింద రూ.2,200 కోట్ల మేర ప్రభుత్వం బకాయిలు చెల్లించాల్సి ఉందని తెలిపారు. బకాయిలు విడుదల కాకపోవడంతో ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు సిబ్బంది జీతాలు, విద్యుత్ బిల్లులు చెల్లించలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పై చదువులు, ఉద్యోగాల కోసం అవసరమైన సర్టిఫికెట్లు అందక విద్యార్థులు నిరాశకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే డ్వాక్రా సంఘాల మహిళలకు వడ్డీలేని రుణాల పథకం కింద రావాల్సిన బకాయిలను కూడా తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు విజయ భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రసాద్ గౌడ్, నాయకులు ఉత్తన్న, అమర్నాథరెడ్డి, రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ పర్మిషన్ నోచుకోని ఆకాంక్ష జూనియర్ కాలేజ్ పై చర్యలు తీసుకోవాలని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ నాయకులు డిమాండ్



**నంద్యాల,జులై17.అక్షర టైమ్స్:-** నంద్యాల పట్టణంలోని ఆకాంక్ష జూనియర్ కళాశాల బిఐఇఎపి (BIEAP) నిబంధనలకు విరుద్ధంగా12వేళ రూపాయలు నుండి 20 వేళ రూపాయలు ఉండాల్సిన ఫీజుల నియంత్రణ ఐఐటి నీట్ ల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుంచి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్న వైనం ఎటువంటి లైబ్రరీ సదుపాయాలు లేకుండా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నటువంటి ఆకాంక్ష జూనియర్ కళాశాలను ఇంతవరకు , ఎటువంటి షిఫ్టింగ్ పర్మిషన్స్ లేకుండా గత మూడు సంవత్సరాల నుండి అ యొక్క కాలేజీ ని ఎలా నడుపుతున్నారో నంద్యాల ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి చోద్యం చూస్తున్నారు.ర్యాంకుల పేరుతో బడుగు బలహీన వర్గాల విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గరనుంచి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నటువంటి నంద్యాలలో పట్టణంలో పద్మావతి నగర్ లో ఉన్నటువంటి ఆకాంక్ష జూనియర్ కళాశాలపై తక్షణమే నంద్యాల జిల్లా డిస్టిక్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ బోర్డు ఆఫీసర్ చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో తీవ్రమైన ఆందోళన చేపడతామని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ నంద్యాల జిల్లా అధ్యక్షులుడ నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర సోషల్ మీడియా స్టేట్ కో ఆర్డినేటర్ నాగ సారి సుంకన్న డిమాండ్ చేస్తున్నారు.

# సకాలంలో స్పందించి బాల్య వివాహాన్ని అడ్డుకున్న పోలీసులకు జిల్లా ఎస్పీ సత్కారం

**బాలిక జీవితానికి అండగా నిలిచిన శక్తి టిం..**

**సేవలను కొనియాడిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పటేల్**




**ఆదోని,జూలై17.అక్షర టైమ్స్:-** బాల్య వివాహాన్ని అడ్డుకుని ఓ మైనర్ బాలిక భవిష్యత్తును కాపాడిన ఆదోని శక్తి బృందం పోలీస్ కానిస్టేబుళ్లు కె. రాజేశ్వరి, ఎస్ వీరాంజనేయులులను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటేల్, ప్రశంసా పత్రాలతో సత్కరించి అభినందించారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో వారి సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. ఇటీవల ఆదోని మండలం ఇస్వి గ్రామానికి చెందిన ఎనిమిదవ తరగతి చదువుతున్న మైనర్ బాలికకు బాల్య వివాహం జరిపేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం అందడంతో శక్తిటీమ్ వెంటనే స్పందించి. ఐసిడిఎస్, రెవెన్యూ, ఆరోగ్యశాఖ, గ్రామ సచివాలయం అధికారులతో సమన్వయం చేసి సంఘటన స్థలానికి చేరుకుని బాలిక కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించి. బాల్య వివాహం చట్టరీత్యా నేరమని, దీనివల్ల బాలిక విద్య, ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం ఉంటుందని వివరించడంతో కుటుంబ సభ్యులు వివాహాన్ని విరమించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పటేల్ మాట్లాడుతూ,పిల్లల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల నివారణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని కొనియాడారు. ఇటువంటి ఘటనలపై పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు కూడా ఎక్కడైనా బాల్య వివాహాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు డయల్ 112 చైల్డ్ హెల్ప్ లైన్ 1098 లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. పిల్లల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేసిన శక్తి బృందం పోలీస్ సిబ్బందితో పాటు సహకరించిన ఇతర శాఖల అధికారులను కూడా వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మహిళ పిఎస్ సిఐ మస్తాన్ వల్లి పాల్గొన్నారు.

# వావ్.. నెలకు జస్ట్ రూ.2000 లతో స్టార్ట్ చేసి రూ.5 కోట్లు పొదుపు చేయొచ్చు! ఈ రూల్ ఫాలో అయితే చాలు..



నిప్పాన్ ఇండియా గ్రోత్ మిడ్‌క్యాప్ ఫండ్ అద్భుతమైన రాబడిని అందించింది. నెలకు కేవలం రూ.2,000 %ాఖ్రా% 30 సంవత్సరాలలో రూ.5 కోట్లుగా మారింది. దీర్ఘకాలిక మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు, ముఖ్యంగా మిడ్‌క్యాప్ ఫండ్లలో, సంపదను ఎలా సృష్టించగలవో ఈ ఫండ్ నిరూపించింది. నెలకు రూ.2,000 పొదుపు చేసుకుంటూ పోతే రూ.5 కోట్లు అవుతుందా? మొదటి చూపులో నమ్మడం కొంచెం కష్టంగా అనిపించవచ్చు, కానీ అది నిజం. మ్యూచువల్ ఫండ్ మార్కెట్లో ఒక ఫండ్ ఉంది, అది దాని పెట్టుబడిదారులకు ఇంత అద్భుతమైన రాబడిని అందించింది. నిప్పాన్ ఇండియా గ్రోత్ మిడ్ క్యాప్ ఫండ్ నెలకు రూ.2,000 ను రూ.5 కోట్లుగా మార్చింది. గత 30 సంవత్సరాలలో ఈ ఫండ్ 22.5 శాతం కంటే ఎక్కువ వార్షిక రాబడిని అందించింది. అందుకే చిన్న నెలవారీ మొత్తాలు కూడా కోట్లుగా మారాయి. ఫండ్ ప్రారంభించినప్పుడు ఎవరైనా రూ.2,000 పెట్టుబడి పెట్టి ఉంటే, నేడు దాని విలువ రూ.5 కోట్లు అయ్యేది. నిప్పాన్ ఇండియా గ్రోత్ మిడ్ క్యాప్ ఫండ్ పెట్టుబడిదారులకు అద్భుతమైన రాబడిని అందించింది. మీరు సరైన నిధిని ఎంచుకుని, ఎక్కువ కాలం పెట్టుబడి పెడితే చిన్న పెట్టుబడులు కూడా గణనీయమైన సంపదను సృష్టించగలవని ఈ ఫండ్ నిరూపిస్తుంది.

**నిప్పాన్ ఇండియా గ్రోత్ మిడ్ క్యాప్ ఫండ్**

ఈ మిడ్-క్యాప్ ఫండ్ 1995 అక్టోబర్ 8న ప్రారంభించారు. గత 30 సంవత్సరాలుగా బలమైన రాబడిని అందించింది. అక్టోబర్ 31 నాటికి దీని మొత్తం రూ.41,268 కోట్లు. రెగ్యులర్ ప్లాన్ ఖర్చు నిష్పత్తి 1.54 శాతం, డైరెక్ట్ ప్లాన్ ఖర్చు నిష్పత్తి 0.74 శాతం. అకాల ఉపసంహరణలకు 1 శాతం నిష్క్రమణ లోడ్ వర్తిస్తుంది. డిసెంబర్ 3 నాటికి ఫండ్ %చీూఎ% రూ.4,216.35.

**రూ.2 వేల నుండి రూ.5 కోట్లు ఎలా ?**

ఈ ఫండ్ 30 సంవత్సరాలుగా యాక్టివ్‌గా ఉంది. ఈ 30 సంవత్సరాలలో %ాఖ్రా% పెట్టుబడులపై 22.63 శాతం అద్భుతమైన రాబడిని అందించింది. ఎవరైనా ప్రారంభం నుండి ప్రతి నెలా రూ.2,000 పెట్టుబడి పెట్టి ఉంటే, మొత్తం పెట్టుబడి రూ.7,20,000 మాత్రమే ఉండేది. అయితే చక్రవడ్డీతో ఆ మొత్తం నేడు సుమారు రూ.53,725,176కి పెరిగి ఉండేది. నిప్పాన్ ఇండియా గ్రోత్ మిడ్ క్యాప్ ఫండ్ బలమైన పనితీరు, అధిక భవిష్యత్తు వృద్ధి సామర్థ్యాన్ని కలిగి ఉన్న మిడ్-క్యాప్ కంపెనీలలో పెట్టుబడి పెడుతుంది. ఫండ్ మేనేజర్ తమ రంగాలలో నాయకులుగా మారే అవకాశం ఉన్న కంపెనీలను ఎంచుకోవడంపై దృష్టి పెడతాడు. దీర్ఘకాలికంగా బెంచ్‌మార్క్‌ను మించిన రాబడిని ఉత్పత్తి చేయడమే లక్ష్యం.

# ఈ నెల 20వ తేదీ నుండి 31 వరకు దస్తావేజు లేఖరుల పెన్ డౌన్ (సమ్మె) ను జయప్రదం చేయండి

**జిల్లా దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘ అధ్యక్ష, కార్యదర్శులు షేక్. ఫరూక్, తోడేటి రమేష్**



**నిరసన తెలుపుతున్న దస్తావేజు లేఖరులు**

**నంద్యాల,జులై17.అక్షర టైమ్స్:-** జిఓ ఎంఎస్ నెంబర్ 396 ద్వారా రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన రిజిస్ట్రేషన్ శాఖ ప్రైవేటీకరణకు నిరసనగా ఈ నెల 20వ తేదీ నుండి 31 వరకు తమ పనులకు స్వస్థి పలికి పెన్ డౌన్ చేయాలని నంద్యాల జిల్లా దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్. ఫరూక్, తోడేటి రమేష్, కార్యదర్శులు శివరాం, మాలిక్ లు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రైవేటీకరణ వల్ల ప్రజల ఆస్తులకు భద్రత కోల్పోవడమే కాకుండా, రాష్ట్ర వ్యాప్తంగా దస్తావేజు లేఖరుల వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న లక్షలాది మంది దస్తావేజు లేఖర్ల జీవనోపాధి కోల్పోయే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ సంస్థను ప్రైవేటీకరణ చేయాలని ఉద్దేశంతో పిపిపి విధానాన్ని అమలు చేయబోతుందని, దీనివల్ల ఎన్నో సంవత్సరాలుగా పనిచేస్తున్న దస్తావేజు లేఖరుల జీవనోపాధి, మనుగడ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై రాష్ట్ర వ్యాప్తంగా దస్తావేజు లేఖరులు నిరసనలు, సమ్మెలు, పెన్ డౌన్ ల రూపములో ఎన్ని చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం వల్ల రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యావత్తు దస్తావేజులేఖర్లు తలపెట్టిన సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. అలాగే ప్రైవేటీకరణను నిరసిస్తూ జిఓఎంఎస్ నెంబర్ 396ను రద్దుచేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది దస్తావేజు లేఖర్ల జీవనభృతిని కాపాడాలని వారు డిమాండు చేశారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న (11) పది సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల పరిధిలోని దస్తావేజు లేఖర్లు అందరూ పెన్ డౌన్ ప్రకటించడమైనది కాబట్టి ప్రజలందరూ సహకరించవలసిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖరుల సంఘ నాయకులు జైలాన్, పిల్లి వెంకటేశ్వర్లు, హుసేన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పార్థసారధి చొరవతో బీమా నమోద గడువు పొడిగింపు

**జూలై 31 లోపు బ్యాంకు లేదా సి.ఎస్.సి ద్వారా నమోదు చేసుకోవాలని రైతులకు విజ్ఞప్తి**

**ఆదోని,జూలై17.అక్షర టైమ్స్:-** ఆదోని నియోజకవర్గంతో పాటు కర్నూలు జిల్లా రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, ఖరీఫ్--2026 వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం ( ఆర్ డబ్ల్యూబి సిఐఎస్) కింద రైతుల నమోదు గడువు పొడిగింపునకు ఆదోని ఎమ్మెల్యే డా”పీవీ పార్థసారథి ప్రత్యేక చొరవ తీసుకున్నారు.రైతులకు పంటల బీమా నమోదు కోసం తగిన సమయం లేకపోవడంతో అనేక మంది రైతులు నమోదు చేసుకోలేకపోతున్నారని గుర్తించిన ఎమ్మెల్యే డా. పార్థసారథి, జిల్లా కలెక్టర్‌తో పలుమార్లు చర్చించి గడువు పొడిగింపునకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు జిల్లా యంత్రాంగం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా, కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించి గడువును 31 జూలై 2026 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.దీంతో లోనీ, నాన్-లోనీ రైతులు తమ పంటల బీమా నమోదును 31-07-2026 లోపు సంబంధిత బ్యాంకు లేదా కామన్ సర్వీస్ సెంటర్ ( సి ఎస్ సి ) ద్వారా పూర్తి చేసుకోవచ్చు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా”పార్థసారథి మాట్లాడుతూ, రైతుల ప్రయోజనాలే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హత కలిగిన ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని చివరి తేదీ వరకు వేచి ఉండకుండా వెంటనే పంటల బీమా నమోదు



చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతులు తప్పనిసరిగా గమనించవలసిన విషయాలు: 16-07-2026 నుండి 31-07-2026 మధ్య నమోదు చేసుకునే రైతులకు బీమా రక్షణ 01-08-2026 నుండి మాత్రమే అమలులో ఉంటుంది.01-07-2026 నుండి 31-07-2026 మధ్య సంభవించిన వాతావరణ నష్టాలకు బీమా రక్షణ లేదా క్లెయిమ్ వర్తించదు.




# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు

**క్షేత్రస్థాయిలో కలెక్టర్ సమగ్ర పరిశీలన**

**ఆలూరులో “సంజీవని” ప్రారంభోత్సవం,బహిరంగ సభ ఏర్పాట్లపై అధికారులకు కీలక ఆదేశాలు**

**ఎలిప్యాడ్ నుంచి సభా వేదిక వరకు అన్ని ఏర్పాట్లపై కలెక్టర్, జేసి, పార్టీ నాయకుల సమీక్ష.**





**ఆదోని,జూలై17.అక్షర టైమ్స్:-** ఆలూరు నియోజకవర్గంలో ఈ నెల 25 న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఎ. సిరి , జాయింట్ కలెక్టర్ నూరల్ ,కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ ,ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ వైకుంఠం జ్యోతి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రారంభించనున్న ప్రతిష్ఠాత్మక “సంజీవని” కార్యక్రమం నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లతో పాటు, బహిరంగ సభ నిర్వహించే ఎలిఫర్డ్ స్థలం, సభా వేదిక, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్, వీఐపీ, మీడియా, ప్రజల ప్రవేశ--నిష్క్రమణ మార్గాలు, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటనకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి, ప్రతి ఏర్పాటును సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక కార్యక్రమమైన “సంజీవని” ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయడంతో పాటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను చారిత్రాత్మక విజయంగా నిలిపేందుకు జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని అధికారులు తెలిపార.


# బంగారం ధరలు ఎంతవరకు పెరుగుతాయంటే.. ? వింటే షాకింగే

బంగారం ధరలు ఇప్పటికే సామాన్య, మధ్యతరగతి ప్రజలకు చుక్కలు చూపిస్తున్నాయి. బ్రేకులు లేకుండా ధరలు జెట్ స్పీడ్‌లో దూసుకెళ్తున్నాయి. ఇప్పటికే లక్షన్నరకు చేరుకున్న బంగారం.. ఏడాది చివరి వరకు మరింత పెరగనుంది. ఇక వచ్చే ఏడాది మరింత పెరగొచ్చనే అంచనాలు వస్తున్నాయి. అయితే ఫిజికల్ గోల్డ్ ధర ఎక్కువ ఎందుకంటే దీనికి తయారీ ఛార్జీలు, జీఎస్టీ, తరుగు వంటివి అదనంగా ఉంటాయి. అలాగే దొంగతనం భయం కూడా ఉంటుంది. ఎందుకంటే ఇంట్లో బంగారం ఉంటే దొంగలు ఎత్తుకెళ్లే అవకాశం ఉంది. కానీ, డిజిటల్ గోల్డ్‌కు ఇలాంటి సమస్యలు ఉండవు. బంగారం, వెండి ధరలు ఎన్నడూ లేనంతగా ఈ ఏడాది రికార్డులు సృష్టిస్తున్నాయి. అంతర్జాతీయంగా నెలకొన్న ఆర్థిక పరిణామాలతో పాటు డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ తగ్గిపోవడంతో గోల్డ్ రేట్ పరుగులు పడుతోంది. ఏకంగా తులం బంగారం లక్షన్నరకు చేరుకోగా.. ప్రస్తుతం నెలకొన్న పరిణామాలను బట్టి చూస్తుంటే ఈ ఏడాది చివరి వరకు మరింత పెరిగే అవకాశముందని తెలుస్తోంది. దీంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అందనంత ఎత్తులోకి గోల్డ్ రేటు చేరుకుంది. బంగారం కొనుగోలు చేయాలనే ఆలోచన వస్తేనే భయపడేంతగా ధరలు షాక్‌ల మీద షాక్‌లు ఇస్తున్నాయి. ఇక బంగారంతో పాటు వెండి ధరలు కూడా రికార్డ్ స్థాయికి చేరుకున్నాయి. ఇటీవల ఏకంగా కేజీ వెండి రెండు లక్షల మార్క్‌కి చేరుకుని ఆల్ టైం గరిష్ట రికార్డ్ నమోదు చేసింది. అంతర్జాతీయంగా డిమాండ్‌కు తగ్గట్లు వెండి సరఫరా లేకపోవడమే ధరల పెరుగుదలకు కారణంగా చెబుతున్నారు. ఇదే క్రమంలో మరో వార్త గుబులు పుట్టిస్తోంది. 2026లో బంగారం ధరలు ఏకంగా 5 నుంచి 30 శాతం వరకు పెరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆర్థిక అస్థిరత క్రమంలో ప్రపంచవ్యాప్తంగా గోల్డ్‌పై ఇన్వెస్ట్ చేసేవారు ఎక్కువైపోయారు. ధరల పెరుగుతాయని అనడానికి అదే పెద్ద కారణంగా విశ్లేషిస్తున్నారు. అంతర్జాతీయంగా ఆర్థిక అస్థిరత తారాస్థాయికి చేరుకుంటోంది. యుద్ధాల వల్ల ఆర్థిక మాంద్యం దెబ్బతినడం, టారిఫ్‌ల పేరుతో ఆందోళనకర పరిస్థితులు, అంతర్జాతీయంగా పెరుగుతున్న అప్పు గోల్డ్ రేట్ల పెరుగుదలకు ప్రధాన కారణాలుగా ఉన్నాయి.ఇక ఇండియా విషయానికొస్తే.. డాలర్‌తో రూపాయి విలువ డిసెంబర్‌లో భారీగా తగ్గింది. డాలర్‌తో రూపాయి విలువ రూ.90.20కి



చేరుకుంది. దీని వల్ల భారత్‌లో బంగారం రేట్లు పెరగనున్నాయి. రూపాయి విలువ పతనమవ్వడం వల్ల విదేశాల నుంచి దిగుమతి చేసుకునే బంగారం ధర పెరుగుతోంది. ఇక ఈ పరిస్థితుల క్రమంలో ఆర్‌బీఐ కూడా బంగారు నిల్వలను పెంచుకుంటోంది. ఈ ఏడాది మార్చి నుంచి సెప్టెంబర్ వరకు 64 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. దీంతో మొత్తం నిల్వలు 880.2కి చేరుకున్నాయి. ఇక అన్ని దేశాలు కూడా ఇదే బాటలో నడుస్తున్నాయి.

# గూగుల్‌లో ఏది పడితే అది సెర్చ్ చేయకండి! ఈ తప్పులు చేస్తే మాత్రం జైలు శిక్ష తప్పదు!




నేటి డిజిటల్ ప్రపంచంలో గూగుల్ శోధన చాలా ముఖ్యం. అయితే, కొన్ని శోధనలు హానికరం, చట్టవిరుద్ధం. ఆయుధాలు, హ్యాకింగ్, మాదకద్రవ్యాల కొనుగోలు వంటి వాటి కోసం శోధిస్తే భారతీయ సైబర్ చట్టాల ప్రకారం కఠిన చర్యలు ఉంటాయి. ఐటీ చట్టం 2000, పోక్సో చట్టం కింద జైలు శిక్ష, జరిమానాలు పడతాయి. నేటి డిజిటల్ ప్రపంచంలో వినోదం, విద్య నుండి రాజకీయాలు, ఆరోగ్యం వరకు దాదాపు ప్రతిదానికీ గూగుల్ సెర్చ్ ఇంజిన్‌పై ఆధారపడుతున్నాం. అయితే కొన్ని రకాల గూగుల్ శోధనలు హానికరం మాత్రమే కాకుండా చట్టవిరుద్ధమైనవని, భారతీయ సైబర్ చట్టాల ప్రకారం కఠినమైన చర్యలను కలిగి ఉంటాయని చాలా మందికి తెలియదు. ఆయుధాలు లేదా బాంబుల తయారీకి సంబంధించిన సమాచారం కోసం శోధించడం, బాంబులు, తుపాకులు, పేలుడు పదార్థాలు లేదా మరేదైనా ఆయుధాన్ని ఎలా తయారు చేయాలో ట్యుటోరియల్స్ కోసం మీరు శోధించడానికి ప్రయత్నిస్తే, జాతీయ భద్రతా సంస్థల నుండి తక్షణ హెచ్చరికలు అందుతాయి. ఈ శోధనలు మిమ్మల్ని డిజిటల్ నిఘాలోకి తీసుకువస్తాయి. పదే పదే ప్రయత్నిస్తే, ప్రశ్నించడం లేదా చట్టపరమైన చర్యలు కూడా తీసుకోవచ్చు. భారతీయ చట్టం ప్రకారం.. చట్టవిరుద్ధంగా ఉపయోగించాలనే ఉద్దేశ్యంతో ఆయుధాలను సృష్టించడం, కలిగి ఉండటం లేదా వాటి గురించి సమాచారాన్ని సేకరించడం చట్టం ప్రకారం శిక్షార్హమైన నేరం. ఈ వినియోగదారులలో చాలామంది, హ్యాకింగ్ అప్లికేషన్లు, పాస్‌వర్డ్-స్టీలింగ్ యుటిలిటీలు లేదా సోషల్ మీడియా ఖాతాలను ఎలా హ్యాక్ చేయాలనే దానిపై ఏదైనా ట్యుటోరియల్ కోసం సాధారణంగా శోధిస్తున్నప్పుడు, చట్టం 2000 ప్రకారం ఇది నేరుగా సైబర్ నేరం కిందకు వస్తుందని గ్రహించరు. హ్యాకింగ్ లేదా హ్యాకింగ్ టెక్నిక్‌ల కోసం శోధించడం .